రంజాన్ ఘనంగా నిర్వహిస్తాం



అల్వాల్‌లోని రహ్మానియ మసీదులో ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

వెంకటాపురం డివిజన్ ఇందిరానగర్‌లో మసీదులో ఇఫ్తార్‌లో కార్పొరేటర్ సబితాకిశోర్

మల్కాజిగిరి, మార్చి 28 : రంజాన్ పండుగను ఘనంగా నిర్వహిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం అల్వాల్ లోని రహ్మానియ మసీదులో ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి, వెంకటాపురం డివిజన్ ఇందిరానగర్‌లోని మసీదులో ఇఫ్తార్ విందులో కార్పొరేటర్ సబితాకిశోర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో రమేశ్, నరేందర్ రెడ్డి, పరమేశ్, అనిల్‌కిశోర్, శరణ్‌గిరి, రహ్మత్ ఖాన్, ఆరిఫ్, మోసిన్, రఫీక్, సాబేర్, రాజాఖ్, తాజుద్దిన్, ఫరీద్, రిజ్వాన్, సమీర్, జమేదర్ పాల్గొన్నారు.

నేడు ఇమాం, మౌజంకు దుస్తుల పంపిణీ

కాప్రా : ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని అన్ని డివిజన్లలోని మసీదులకు చెందిన ఇమాం, మౌజంకు రంజాన్ ను పురస్కరించుకొని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తన సొంత నిధులతో దుస్తులు పంపిణీ చేయనున్నారు. ఏఎస్ రావు నగర్ డివిజన్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఉదయం 10 గంటలకు పంపిణీ కార్యక్రమం ఉంటుందని ఉప్పల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఒక ప్రకటనలో ద్వారా తెలిపారు.

చిలుకనగర్ లో ఇఫ్తార్ విందు

ఉప్పల్ : చిలుకానగర్ డివిజన్‌లోని మసీద్ ఈనూర్ ఈ మదీనా అధ్యక్షుడు అనిఫ్ బాయ్, వారి కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు, ప్రార్థనలో చిలుకా నగర్ డివిజన్ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మాజీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు హాజరైనారు. ప్రత్యేక ప్రార్థనలు చేసి ఇఫ్తార్ విందు పాల్గొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఏదుల్లా కొండల్ రెడ్డి, కోకొండ జగన్, ఫొటో బాలు, ఎండీ అల్తాఫ్, ఎండీ తయర్ బాయ్, ఎండీ షఫీ, ఎండీ మహమ్మద్, మైనార్టీ సోదరులు, పాల్గొన్నారు.

రంజాన్ తోఫా అందజేత

మల్లాపూర్, మార్చి 28 : రంజాన్ పండుగను పురస్కరించుకొని చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఐజీకాలనీ, పెద్ద చర్లపల్లి, ఈసీనగర్, భరత్‌నగర్, బిఎన్.రెడ్డినగర్‌లలోని మసీదు మత పెద్దలకు స్టాండింగ్ కౌన్సిల్ సభ్యురాలు కార్పొరేటర్ బొంతు శ్రీదేవియాదవ్ శుక్రవారం రంజాన్ తోఫాలను అందజేశారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్


తోఫా అందజేస్తున్న స్టాండింగ్ కౌన్సిల్ సభ్యురాలు కార్పొరేటర్ బొంతు శ్రీదేవియాదవ్

బీఆర్ఎస్‌లోకి.. రిటైర్డ్ ప్రొఫెసర్

కాప్రా : కాప్రా డివిజన్ పరిధిలోని పంచశీల కాలనీకి చెందిన రిటైర్డ్ ప్రొఫెసర్ సవిత ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆమెకు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించారు. ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

కాశీ విశ్వనాథుడి కల్యాణం

కాప్రా, మార్చి 28 : కాప్రా డివిజన్ ఎల్లారెడ్డి గూడ శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలోని కాశీ విశ్వనాథ స్వామి వారి 60వ వార్షిక కల్యాణం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పరిసర కాలనీల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసి కల్యాణోత్సవాన్ని తిలకించారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై, స్వామి వారి అన్నప్రసాద వితరణలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్, బీఆర్ఎస్ నాయకులు సాయిజన్ శేఖర్ , బైరి నవీన్‌గౌడ్, భాస్కర్ గౌడ్, బీఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఉప్పల్, మార్చి 28 : నాచారం డివిజన్ ఎర్రగుంటకి చెందిన విజయ్‌కుమార్ – లక్ష్మి వెంకటేశ్ – శ్రీదేవి కులాంతర వివాహం చేసుకున్నారు. వారికి షెడ్యూల్డ్ కులాల నుంచి మంజూరు చేసిన రూ.2.50 ల చెక్కులను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో అందజేశారు. కార్యక్రమంలో పార్టీ గ్రేటర్ నాయకులు సాయిజెన్ శేఖర్, అధికారులు పాండు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలి

మల్లాపూర్ : విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలని, సమాజం, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం మీర్ పేట్ హౌసింగ్ బోర్డు డివిజన్ పరిధి అన్న పూర్ణ కాలనీలోని శ్రీనికేతన్ ప్లేస్కూల్ గ్రాడ్యుయేట్ డే సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఎంబీబీఎస్ సాధించిన వారికి తానే ఫీజు చెల్లిస్తానని అన్నారు. విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ నరసింహ, ఇన్‌చార్జి లావణ్య వర్మ, బీఆర్ఎస్ నాయకులు నెమలి రవి, ఉస్మాన్, కాలనీ అధ్యక్షుడు నర్సింహ, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉండని ప్రాంతాలు

కీసర, మార్చి 28 : 11 కేవీ కరీంగూడ ఫీడర్ పరిధిలో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని కీసర ఏఈ మురళీకృష్ణ తెలిపారు. శనివారం మధ్యాహ్నం 2 : 30 నుంచి 3 : 30 గంటల వరకు కీరంగూడ గ్రామం, శిల్ప వెంచర్, తారక ఎన్‌క్లేవ్, కాకతీయ ఎన్‌క్లేవ్, శుభకర ఎన్‌క్లేవ్, అక్షయ ఎన్‌క్లేవ్, సాహిత హరిహర, లోటస్ కౌంటీ, సాయి కాలనీ, చంద్ర ఎన్‌క్లేవ్, రాజిరెడ్డి ఎన్‌క్లేవ్, మైత్రీనగర్, భగవాన్ కాలనీ, గ్రీన్ సిటీ, నక్షత్ర ఎన్‌క్లేవ్, లెజెండ్ కాలనీ, నీలగిరి ఎస్టేట్, కరీంగూడ అగ్రికల్చర్ ఫీడర్ పరిధిలో రాంపల్లి సబ్‌స్టేషన్ నందు, సాయంత్రం 4 నుంచి 5గంటల వరకు జాఫర్‌గూడ, తుర్క దాయర, బాలవికాస్ కాలనీ, రాంపల్లిదాయరలోని అగ్రికల్చర్ ఏరియాల్లో విద్యుత్ ఉండదు.

31న గుబ్బరిగుట్ట ఎల్లమ్మ ఆలయ ద్వితీయ వార్షికోత్సవం

పోచారం : పోచారం మున్సిపాలిటీ ప్రతాప సింగారంలోని గుబ్బరిగుట్ట మైసమ్మ ఆలయ ద్వితీయ వార్షికోత్సవం ఈ నెల 31న జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. ఉదయం 8 గంటలకు గో పూజ, గణపతి పూజ, పుణ్యాహవాచనం, మూలమూర్తుల అభిషేకం, యాగశాల ప్రవేశం పూజలు జరుగుతాయని భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు పొందాలని కోరారు. కార్యక్రమాలకు మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి పాల్గొంటారని తెలిపారు.

ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్ కల్పించాలి

ఘట్‌కేసర్ : తెలంగాణలో జనాభా పరంగా అత్యధికంగా ఉన్న ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఘనపూర్ మాజీ సర్పంచ్ నానావత్ రూప్‌సింగ్ నాయక్ డిమాండ్ చేశారు. ఘనపూర్‌లో శుక్రవారం మాట్లాడుతూ.. దేశంలో 700 పైగా భాషలున్నాయని, హిందీ తర్వాత అత్యధికంగా మాట్లాడే భాష గోర్ బోలె అన్నారు. ఎస్టీల భాషపై అసెంబ్లీలో చర్చించటం శుభ పరిణామం అన్నారు. సమాజంలో ఎస్టీలకు గుర్తింపు తేవాలని ప్రతి రంగంలో వారికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

పార్టీ సభ్యులకు అండగా ఉంటాం..

మల్కాజిగిరి, మార్చి 28 : బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మల్కాజిగిరికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు వీరేశంయాదవ్ సతీమణి రుక్మిణి మరణించడంతో ఆమె పార్థివదేహంపై ఎమ్మెల్యే పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్కిల్ జేఏసీ అధ్యక్షుడు వెంకన్న, పరశురాంరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కోర్టు అధ్యక్షుడిగా అమరేందర్ రెడ్డి

మల్లాపూర్, మార్చి 28 : మేడ్చల్ –మల్కాజిగిరి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికలు గురువారం అర్ధరాత్రి వరకు కొనసాగాయి. బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్.అమరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా కే మాధవి, ప్రధాన కార్యదర్శిగా వి. బాపి రెడ్డి, జాయింట్ సెక్రటరీగా పి.వి. ధనలక్ష్మి, కోశాధికారిగా కే మురళి, లైబ్రరీ అనగా ఎం.వెంకటేశ్, స్పోర్ట్స్ సెక్రటరీగా ఎస్.శివకుమార్, మహిళా సెక్రటరీగా టి.రేణుకా దేవి, ఈసీ మెంబర్లు రాధా ప్రసన్న, దినేశ్, సాయి సౌరేశ్రావణ్, సాయి సందీప్, ప్రశాంత్‌నును ఎన్నుకున్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

మల్లాపూర్ / కాప్రా : కుషాయిగూడ పోలీసులు, యాంటీ డ్రగ్ సోల్జర్స్ ఆధ్వర్యంలో తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ డిపార్ట్మెంట్ సహకారంతో ఈసీఐఎల్ లోని సాయి సుధీర్ డిగ్రీ, పీజీ కాలేజీ లో డ్రగ్స్, మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, మానసిక ప్రభావాలు, సైబర్ నేరాల బారిన పడితే వచ్చే ఆర్థిక సమస్యలు, చట్టపరమైన పరిణామాలు, వాటి ప్రభావాలు, నివారణ చర్యల పై పోలీసు అధికారులు వివరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటే ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ సుధాకర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్,సైబర్ క్రైమ్ రాజు, సురేశ్, మోహన్, ముక్కంటి, శ్రీశైలం, కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ రోడ్డు వేశారు ..నీరు పోయడం మరిచారు

పోచారం : సీసీ రోడ్డు వేశారు.. కానీ నీటిని పోయడం మరిచారు. రోడ్డు ఎండకు ఎండిపోయి కనిపిస్తుంది. ఇది పోచారం మున్సిపాలిటీ 3వ వార్డులోని వైకుంఠధామం వద్ద నెలకొన్నది. ఎస్టీ, లక్ష్మీనర్సింహా కాలనీలోని వైకుంఠధామాలలో అధికారులు అభివృద్ధి పనులను చేపట్టారు. కంకర వేశారు.. సీసీ రోడ్డు పై నీటిని పోయకుండా మట్టిని పోసి వదిలేశారు. పనులు నాణ్యతతో జరిగే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

తాళాలు పగులగొట్టి..

మల్కాజిగిరి : ఇంటి తాళాలు పగులగొట్టి చోరీ చేసిన ఘటన అల్వాల్ పీఎస్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ రాహుల్ దేవ్ కథనం ప్రకారం.. రామాలమం వీధిలో శుక్రవారం బందువుల ఇంటికి వెళ్లి వచ్చేలోపు రాత్రి తాళం వేసిన ఇంట్లోని అల్మరాలోని 30తులాల బంగారు ఆభరణాలు, రూ.70వేలు చోరీ చేసుకుని దుండగులు పరారైనారు. ఇంటి యజమాని చోరీ జరిగినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు లో ఉన్నది.

చైన్ స్నాచింగ్

నిందితుడి కోసం గాలింపు

శామీర్ పేట్, మార్చి 28 : చైన్ స్నాచింగ్ ఘటన శామీర్ పేట్ పీఎస్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకున్నది. బాధితురాలు, పోలీసుల కథనం ప్రకారం .. తూంకుంట మున్సిపల్ దేవర యాంజాల్‌కు చెందిన సరపల్లి వరలక్ష్మి పెద్దకొడుకు వద్ద ఉండేది. చిన్న కొడుకు దగ్గర ఉండడానికి కీసర మండలం తిమ్మాయిపల్లికి వెళ్లింది. పింఛన్ కోసం శుక్రవారం దేవరయాంజాల్‌కు వెళ్లి మధ్యాహ్నం ఇంటికి రావడానికి వెదొంగల మైసమ్మ చౌరస్తా (తందూరి) ఆటోస్టాండ్ వద్ద వేచి ఉన్నది. ద్విచక్ర వాహనంపై వచ్చిన ఓ వ్యక్తి లిఫ్ట్ ఇస్తానని నమ్మబలికి కొద్ది దూరం వెళ్లి పక్కనే ఉన్న వెంచర్ వద్దకు తీసుకెళ్లాడు. మెడలో నుంచి బంగారు చైన్ దొంగిలించాడు. మహిళ తెరుకునేలోపే అక్కడ పరారీ అయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించారు. బాధితుల ఫిర్యాదు మేరకు 2 తులాల పుస్తెల తాడు అపహరణకు గురైనట్లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. సీసీ కెమెరాలను జల్లెడ పడుతున్నారు. బైక్ పై వచ్చిన వ్యక్తి 25–30 మధ్య వయస్సు ఉన్నదని, తెలుపు, ఆకుపచ్చ రంగు చొక్కా వేసుకుని ఉన్నట్లు తెలిపారు.

గోవుల తరలింపు

మేడ్చల్ : అక్రమంగా గోవులను రవాణా చేస్తున్న లారీని గురువారం రాత్రి స్థానికులు పట్టుకున్నారు. మధ్య ప్రదేశ్ నుంచి నగరానికి గోవులను తరలిస్తున్న లారీని మేడ్చల్ పీఎస్ పరిధిలోని ఔటర్‌రింగ్ రోడ్డు వద్ద అడ్డుకున్నారు. మొత్తం 32 లో 25 ఆవులు, ఏడు ఎద్దులున్నాయి. లారీ డ్రైవర్ ను వారు మేడ్చల్ పోలీసులకు అప్పగించారు. డ్రైవర్‌ను మేడ్చల్ పోలీసులు అదుపులోకి తీసుకొని, గోవులను గోశాలకు తరలించారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

కాంగ్రెస్ ప్రభుత్వం పతనం ఖాయం

ఘట్‌కేసర్, మార్చి 28 : మేడ్చల్ నియోజకవర్గంలోని రైతుల ఉసురు తగిలి కాంగ్రెస్ ప్రభుత్వానికి పతనం తప్పదని మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఘట్‌కేసర్ పట్టణంలోని మండల రైతు సేవా సహకార సంఘం కార్యాలయంలో ఎండీ రాహుల్ తో సహకార సంఘం డైరెక్టర్ జిల్లాల పోచిరెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు కొమ్మిడి మహిపాల్ రెడ్డి తో కలిసి ఏనుగు సుదర్శన్ రెడ్డి రైతు రుణమాఫీ సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ.. అధికార పార్టీ నాయకుల అసమర్థత వల్ల మేడ్చల్ నియోజకవర్గంలోని 32 వేల మంది రైతులలో కేవలం 7 వేల మంది రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందన్నారు. మిగిలిన 25 వేల మంది రైతులు నిరీక్షిస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల సమయంలో బూటకపు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ నేడు సిగ్గులేకుండా రుణమాఫీ పూర్తి అయిందని చెప్పుకుంటున్నట్లు విమర్శించారు. కాంగ్రెస్ పార్టీని నమ్మిన రైతులకు రుణమాఫీ జరగకపోవడంతో పంట రుణాల రీ షెడ్యూలు జరగక పెట్టుబడికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పటికైనా కండ్లు తెరిచి తాము చేస్తున్న అరాచక పాలన ఆపివేసి రైతాంగానికి సంపూర్ణ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల నియోజకవర్గ రైతులతో కలిసి ఉద్యమానికి సిద్ధంగా ఉన్నట్లు హెచ్చరించారు.


రుణమాఫీపై ఎండీతో చర్చిస్తున్న సుదర్శన్ రెడ్డి

రామంతాపూర్,మార్చి 28 : హబ్సిగూడ డివిజన్ పరిధిలోని రాంరెడ్డినగర్ నల్ల పోచమ్మ దేవాలయ తొమ్మిదవ వార్షికోత్సవానికి సుప్ర యూత్ అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం సాయికిరణ్ శుక్రవారం 10 వేల నగదును ఆలయ ప్రతినిధులకు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రతినిధులు అరుణత్రం వెంకన్న, సత్తాయా దగరి,, శ్రీనివాస్, నాగరాజు, అశోక్ పాల్గొన్నారు.

తవ్విన రోడ్లతో ఇబ్బందులు

కాలనీ వాసుల ఫిర్యాదు చేసినాపట్టించుకొని అధికారులు

రామంతాపూర్,మార్చి 28 : రామంతాపూర్ డివిజన్‌లోని ఈస్ట్ శ్రీనివాసపురంలో రూ.25 లక్షల వ్యయంతోచేపట్టనున్న సీసీ రోడ్ల కోసం రోడ్లు తవ్వడం కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాటర్ వర్క్స్ అధికారులు డ్రైనేజీ ని బాగు చేయాల్సి ఉంది. అది అయిన తర్వాత సీసీ రోడ్డు వేస్తామని అధికారులు చెప్పుతున్నారు. డ్రైనేజీ బాగు చేయ్యరు. సీసీ రోడ్డు వేయ్యరు. కంకర తేలి, పొంగుతున్న మురుగు నీరు తో కాలనీ వాసులు అవస్థలు ఇంత అంతకావు. ఎన్ని సార్లు అధికారులకు చెప్పినా రేపు, చేస్తాం, ఎల్లుండి చేస్తామని చెప్పుతున్నారే తప్ప రోడ్డు వేయడం లేదని కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తంచేశారు. కార్పొరేటర్‌కు ఫిర్యాదు చేసామన్నారు. అయినా ఫలితం లేదన్నారు. విషయంలోసంబంధిత ఇంజినీరింగ్, వాటర్ వర్క్స్ అధికారుల మధ్య సమన్వయ లోపం స్పష్టంగా కనిపిస్తుంది. నెల రోజుల నుంచి తమ వాహనాలను రోడ్డు మీద పెట్టుకోవాల్సి వస్తుందని స్తానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణం కాలనీ లో డ్రైనేజీ బాగు చేసి సీసీ రోడ్డు వేయాలని స్తానికులు కోరుతున్నారు.

వాటర్ వర్క్స్ అధికారులు డ్రైనేజీ బాగు చేస్తే రోడ్డు వేస్తాం

ఈస్ట్ శ్రీనివాసపురంలో సీసీ రోడ్లు వేయలంటే డ్రైనేజీ బాగు చేయాలని అందుకోసం సంబంధిత వాటర్ వర్క్స్ అధికారులకు చెప్పామని త్వరలో అది పూర్తి కాగానే సీసీ రోడ్డు వేస్తామని ఏఈ శ్వేత తెలిపారు. పనులు చేపట్టి సీసీ రోడ్డు ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు.

- శ్వేత , ఏఈ

ఇన్‌స్టాగ్రాం చూడొద్దన్నందుకు..

జవహర్‌నగర్, మార్చి 28: ఇన్‌స్టాగ్రాం, చూడొద్దని కుటుంబసభ్యులు మందలించడంతో ఓ బాలిక ఇంటి నుంచి వెళ్లిపోయింది. ఈ ఘటన జవహర్‌నగర్ పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. ఎస్‌హెచ్‌వో సైదయ్య తెలిపిన కథనం ప్రకారం.. హకీంపేట్ సింగాయిపల్లి ప్రాంతలో బోయిని రాణి, భర్త సంతోష్, ఇద్దరు పిల్లలతో నివసిస్తున్నారు. కుమార్తె అనుష్క ఫోన్‌లో తరచుగా ఇన్‌స్టాగ్రాం, స్నాప్‌ఛాట్ చూస్తూ ఉంటడంతో తల్లిదండ్రులు మందిలించారు. మనస్థాపానికి గురైన అనుష్క 27న ఇంట్లో చెప్పకుండా బయటకు వెళ్లి రాలేదు. చుట్టుప్రక్కల, బంధువుల వద్ద వెతికిన సమాచారం లభించలేదు. కుటుంబసభ్యులు జవహర్‌నగర్ పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

పెండ్లి విషయంలో గొడవ..

పెండ్లి విషయంలో ఇంట్లో గొడవ చోటుచేసుకోవడంతో యువకుడు అదృశ్యమయ్యాడు. ఈ ఘటన బాలాజీనగర్‌లో చోటుచేసుకున్నది. ఎస్‌హెచ్‌వో సైదయ్య తెలిపిన కథనం ప్రకారం.. మహంకాళీటెంపుల్ రోడ్‌లో వడ్డేపల్లి పుష్ప కుటుంబ సభ్యులతో నివసిస్తున్నారు. కుమారుడు సాయిపవన్‌తో పెండ్లి విషయంలో గొడవ జరిగింది. 27న ఫోన్ ఇంట్లోనే పెట్టి బయటకు వెళ్లి రాలేదు. చుట్టుప్రక్కల, బంధువుల వద్ద వెతికిన సమాచారం లభించలేదు. కుటుంబసభ్యులు పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో ఉన్నది. చేస్తున్నారు.

పాల ప్యాకెట్ కోసం వెళ్లి..

పాల ప్యాకెట్ తీసుకురావడానికి బయటకు వెళ్లి ఓ వ్యక్తి తిరిగి రాలేదు. ఈ ఘటన అంబేద్కర్‌నగర్‌లో చోటుచేసుకున్నది. పల్లా లక్ష్మి, భర్త శ్రీకాంత్, కుటుంబసభ్యులతో కలిసి నివసిస్తున్నారు. గతంలో పల్లా శ్రీకాంత్ హత్య కేసులో జైలుకు వెళ్లి తిరిగి వచ్చాడు. అప్పటి నుంచి శ్రీకాంత్ మనసికంగా ఇబ్బందులు పడుతూ ఎర్రగడ్డ మానసిక దవాఖానలో చికిత్స పొందుతూ జీవిస్తున్నాడు. 27న ప్యాల ప్యాకెట్ కోసమని ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగిరాలేదు. కుటుంబసభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో ఉన్నది.